# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 111 గురువారం 29-01-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను


- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక

## క్యాలెండర్ ఆవిష్కరించిన - డిఎస్పి హనుమంతరావు.





**సత్తెనపల్లి జనవరి 29. 2026: క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రవికాంత్.**

క్రైం కౌంటర్ దిన పత్రిక నూతన క్యాలెండర్, న్యూస్ లోగోను సత్తెనపల్లి సబ్- డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయంలో గురువారం సత్తెనపల్లి, నరసరావుపేట డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయాలను పండుగలను తిథివారాలను ప్రతిబింబించే ఒక పవిత్రమైన కార్యక్రమం. కాలగమనంలో శుభ సమయాలు గుర్తు చేస్తూ మంచి ఆలోచనతో ఏడాదిని ప్రణాళిక బద్ధంగా మొదలుపెట్టేలా ప్రేరేపిస్తుంది అన్నారు. క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ప్రతి పేజీలో తెలుగువారి జీవనశైలి సంస్కృతి కనిపిస్తుంది, ప్రతిరోజు మార్గదర్శిగా నిలుస్తుంది అని అన్నారు .కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ అంటే మన జీవితంలో కొత్త సవాలను అవకాశాలను స్వీకరిస్తూ ముందుకు సాగే ఒక శుభ సంకల్పం అని తెలిపారు. ముఖ్యంగా తెలుగువారి సాక్షాత్కారం అంటే కేవలం తేదీలను చూడటం కాదు మన తెలుగు సాంప్రదాయాన్ని పండగలను ముఖ్యమైన స్థితిని గుర్తించుకునే జ్ఞాపకాల పుట్ట,గొప్ప ఆచారమే క్యాలెండర్ ఆవిష్కరణ అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మేదరమట్ల హనుమంతరావు సత్తెనపల్లి నర్సరావుపేట డిఎస్పియం. రవికాంత్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్, జక్క శ్రీకాంత్ ఆఫీస్ ఇంచార్జ్, కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జ్, నాయక్ బెల్లంకొండ రిపోటర్, పరసు ప్రవీణ్ ఆఫీస్ గ్రాఫిక్ డిజైనర్ తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్ వేయడానికి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త...




మీ జేబుకు చిల్లు... ఇల్లు టాక్స్ నల్ల టాక్స్ కట్టి ఉంటేనే నామినేషన్ వేయడానికి అర్హత.....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో నామినేషన్ పత్రాలలో మాత్రం ఎలాంటి షరతులు లేవు మరి ఇవి ఇల్లు టాక్స్ నల్ల టాక్స్ కట్టమనడానికి ఎవరు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు ప్రజలే గమనించాలి. జనవరి 28 నుండి నామినేషన్ కు సంబంధించిన పత్రాలు సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయంలో స్వీకరిస్తున్నారు. ఈ విషయమై అభ్యర్థులు నామినేషన్ వేయడానికి మున్సిపల్ కార్యాలయానికి అన్ని పత్రాలను తీసుకొని వెళితే ఇందులో నో డ్యూ. సర్టిఫికెట్ కావాలి అని అభ్యర్థులను ఇబ్బందిలకు గురి చేస్తున్నారు. పత్రాలు సమర్పించిన కూడా ఇల్లు టాక్స్ నల్ల టాక్స్ కడితేనే మీకు నామినేషన్ వేయడానికి అర్హత అని నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులకు చెప్పడంపై మండిపడుతున్నారు అభ్యర్థులు. ఏది ఏమైనా రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన కూడా కొన్ని సంబంధంలేని నియమ నిబంధనలు పెట్టి సొంత లాభాల కోసం పైసా వసూల్ పై పడ్డ మున్సిపాలిటీ కార్యాలయాలు మరి దీనికి అనుమతులు ప్రభుత్వం ఇచ్చిందా లేకుంటే జిల్లా కలెక్టర్ ఇచ్చాడా అనే పై గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కును ఇలా అవసరం ఉన్నా లేకున్నా అనవసరమైన కొన్ని కారణాలు చెప్పి ఇలా అభ్యర్థుల జేబులోకి చిల్లుపడే విధంగా వ్యవహరిస్తున్నారు మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నియమావళి ఉందని వసూలు చేయడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు ప్రస్తుతం మున్సిపాలిటీ కార్యాలయంలో. మరి ఈ వసలు ఇంటి పన్నులపై నీటి పనులపై ఒక విధంగా మంచిదే కానీ మరి అందరికీ వర్తిస్తుందా ఇందులో కొందరికి వర్తిస్తుందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతం ఉన్న ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు దానికి కట్టుబడి ఉంటామని దీనిపై జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి మార్పు చేర్పులు చేసి ఎలాంటి చెరతులు లేకుండా ఎన్నికల నియమాలు ప్రకారమే అభ్యర్థుల ద్వారా నామినేషన్ పత్రాలు స్వీకరించాలని మరొక్కసారి నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు మీడియాకు తెలిపారు.

## జంతర్ మంతర్ గోల్మాల్..

ఇల్లు ఒక కాలనీలో ఓటు మరో కాలనీలో ఇది కథ నిలువెత్తు నిదర్శనం కల్వకుర్తి మున్సిపాలిటీ నిర్వాహకుల ఘనకార్యం....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి:–

కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన పద్మమ్మ అనే మహిళ ఇల్లు ఇంద్రనగర్ 21వ వార్డులో ఉంది కానీ గతంలో కూడా ఇప్పుడు కూడా ప్రస్తుతం ఎలక్షన్లో ఓటు వేయడానికి మరో వార్డులో వేరే పోలింగ్ బూతులలో ఓటు వినియోగించుకోవడానికి ఓటు ఏర్పాటు లిస్టులో చేయడం జరిగింది. కానీ తమ ఇల్లు ఉన్న కాలనీలో తమ ఓటు రావాలి కానీ పక్క కాలనీలలో నేను ఓటు వేయడం ఏంటి అని గతంలో కూడా అధికారుల దృష్టికి సంబంధిత ఆశ వర్కర్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది మరి నిర్లక్ష్యంగా వ్యవహరించింది ఎవరు నష్టపోయేది ఎవరు? మరి దీనిపై ఎవరు స్పందించాలి. ఓటు హక్కు దేవుడెరుగు ఇల్లు ఒక చోట ఓటు ఒకచోట ఇది ఎక్కడి న్యాయం అని మహిళా ఆవేదన వ్యక్తం చేస్తుంది. మరి దీనికి పరిష్కారం కమిషనర్ చూపిస్తాడా లేక ఎమ్మెల్యే చూపిస్తాడా. దీనికి ఎవరు పరిష్కారం ఎలక్షన్ టైం లో చేతులు దులుపుకొని వెళ్లే నాయకులు స్పందిస్తారా ఏది ఏమైనా అన్ని అవకత అవకలు ఏర్పడ్డాయి. పరిష్కారం సమస్య క్లియర్ కాకుండానే ఎలక్షన్ పైగా ఎవరి ఓటు ఎక్కడుందో తెలియని విషయం. కొందరు చేసిన తప్పిదాలకు ఓ వార్డులో ఓటు వేయవలసిన వారు మరో చోట అవకాశం రావడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఇంద్రనగర్ మరియు కాలనీలలో నివసించే కాలనీవాసులు. సమస్య పరిష్కారం కాకుండానే ఎలక్షన్ ఏర్పాట్లు వీడికి తోడు చక చక నామినేషన్లు ఇక్కడ అందరూ బాగున్నారు కానీ ఓటర్ మహాశయులు మాత్రం అసంతృప్తితోనే ఉన్నారు దీనికి పరిష్కారం చేయకపోగా ఎక్కడేసిన గొంగడి అక్కడ ఉంచి ఎలక్షన్ నిర్వహించడంపై కొంత మాత్రం అసంతృప్తిగానే కల్వకుర్తి ప్రజలు ఉన్నారు.

## మున్సిపల్ బరిలో సిపిఐ అభ్యర్థుల పోటీ




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లుకాస్ జనవరి 28

నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో మూడు వార్డుల్లో సిపిఐ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు ప్రకటించారు. బుధవారం నాడు నేరేడుచర్ల పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఏ వార్డులలో ఏ సమస్య ఉన్న ముందుగా స్పందించేది సిపిఐ పార్టీ అని ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజల కొరకు పని చేసే పార్టీ సిపిఐ అని ముఖ్యంగా కార్మిక వర్గ శ్రేయస్సు కోసం వారి హక్కుల కోసం విద్యార్థుల యువజన మహిళ హక్కుల కోసం ఇంటి స్థలాల సమస్య పైన, రేషన్ కార్డుల సమస్య పైన రైతాంగం ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధర కొరకు అనేక ధర్నాలు, రాస్తారోకోలు, ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీది అని ఆయన గుర్తు చేశారు. పట్టణంలోని 12వ వార్డు నుంచి నేరేడుచర్ల ప్రాంత పార్టీ నిర్మాణ బాధ్యుడు దూళిపాల ధనుంజయ నాయుడు, 6వ వార్డు నుంచి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, 8వ వార్డు నుంచి ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సతీమణి జానకిని బరిలో నిలపనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలక్ష్మి ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికడదాం ఆడపిల్లలను రక్షిద్దాం




మండల లీగల్ సర్వీస్ కమ్యూనిటీ హుజుర్ నగర్

క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జనవరి 28

జానలదిన్న గ్రామపంచాయతీలో బాల్య వివాహాలని అరికడదాం ఆడపిల్లని ఎదగనిద్దాం లైంగిక నేరాల నుండి ఆడపిల్లలను రక్షిద్దాం అనే కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి వర్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ ఆడపిల్లలకు కనీస వయసు ఆరోగ్యం, విద్య, మానసిక స్థితి పట్ల తల్లిదండ్రులు, సమాజం కనీస అవగాహన కలిగి ఉండాలని ప్రతి విషయంలో తల్లిదండ్రుల పాత్ర గొప్పదని, లైంగిక వేధింపుల నుండి మరియు పిల్లల అశ్లీలత వంటి నేరాల నుండి 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లల్ని నిరోధించడానికి 2012 సంవత్సరంలో పార్లమెంట్ ఫోక్స్ చట్టాన్ని రూపొందించిందని మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ చట్టం రూపొందించబడిందని ఈ చట్టం లింగతంగా ఉంటుందని అలాగే పిల్లలపై జరిగే లైంగిక నేరాలని ఈ చట్టం ప్రత్యేక న్యాయస్థానం వివరిస్తుందని జానలదిన్న గ్రామస్తులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్, బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో మరో తెలంగాణ వ్యక్తి మృతి..



అమెరికాలో తెలంగాణ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హర్షవర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మరణించారు. ఫ్లోరిడాలో నివసిస్తున్న ఆయన.. వర్క్ ఫ్రం హోం చేస్తుండగా అకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో అతడి స్వగ్రామం వనపర్తి జిల్లా బొల్లారంలో విషాదం అలుముకుంది. మరోవైపు మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో తెలంగాణకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అకాల మరణం చెందారు. వనపర్తి జిల్లాకు చెందిన హర్షవర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మరణించడంతో ఆయన స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామానికి చెందిన హర్షవర్ధన్‌రెడ్డి గత పదేళ్లుగా అమెరికాలో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఆయన ఫ్లోరిడాలో నివాసముంటూ ఓ ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి తన నివాసంలో వర్క్ ఫ్రం హోం చేస్తుండగా ఆయనకు అకస్మాత్తుగా తీవ్రమైన గుండెపోటు వచ్చింది. ఆస్పత్రికి తరలించే లోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం బొల్లారం గ్రామ సర్పంచ్‌గా సేవలందిస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి ఉన్నత స్థితిలో ఉన్న కుమారుడు ఇలా అకస్మాత్తుగా మరణించాడనే వార్త వినగానే తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. హర్షవర్ధన్‌రెడ్డికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. పదేళ్లుగా అమెరికాలోనే ఉంటున్న ఆయన తన కుటుంబంతో కలిసి సంతోషంగా జీవిస్తూ ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం స్నేహితులను, బంధువులను దిగ్భ్రాంతికి గురిచేసింది. సర్పంచ్ కుమారుడు, గ్రామానికి చెందిన విద్యావంతుడు కావడంతో బొల్లారంలో నిశ్శబ్దం ఆవరించింది. హర్షవర్ధన్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు అమెరికాలోని తెలుగు సంఘాలు, ప్రభుత్వ ప్రతినిధుల సహాయాన్ని కోరుతున్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ వంతెన వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎనిమిది మంది విద్యార్థులు కారులో మౌలాలి నుంచి పోచారం వైపు వెళ్తున్నారు. వంతెన పిల్లర్ నంబర్ 97 వద్దకు రాగానే, అతివేగంగా ఉన్న కారు అదుపు తప్పి పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయివరుణ్ (23), నిఖిల్ (22) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన వెంకట్, రాకేశ్‌లను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కారులో ఉన్న మిగిలిన నలుగురు విద్యార్థులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదేళ్లలో వృద్ధ రాష్ట్రంగా తెలంగాణ..




తెలంగాణ త్వరలో వృద్ధుల రాష్ట్రంగా మారనుందని, సంతానోత్పత్తి రేటు 1.5కి పడిపోవడమే దీనికి కారణమని ఆర్బీఐ నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2036 నాటికి రాష్ట్ర జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 17.1 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తోంది. ఇది ప్రభుత్వ బడ్జెట్‌పై, ముఖ్యంగా పెన్షన్లు, వైద్య ఖర్చులపై భారం పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దీనికి పరిష్కారంగా.. యువతకు నైపుణ్యాలు అందించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచన. యువ రాష్ట్రం (రైజింగ్ స్టేట్)గా గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ , మరో పదేళ్లలో 'ఏజింగ్ స్టేట్' (వృద్ధ రాష్ట్రం)గా మారనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం తెలంగాణలో సంతానోత్పత్తి రేటు 1.5కి పడిపోవడమే. దీంతో రానున్న పది సంవత్సరాలలో, అంటే 2036 నాటికి రాష్ట్రంలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరిగి, తెలంగాణ 'వృద్ధ రాష్ట్రం'గా నిలుస్తుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. ప్రస్తుతం యువత అధికంగా ఉన్న తెలంగాణ, పదేళ్లలో వృద్ధాప్య రాష్ట్రంగా మారుతుందని ఆర్బీఐ తెలిపింది. 2036 నాటికి రాష్ట్ర జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 17.1 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. సంతానోత్పత్తి రేటు 1.5కి తగ్గడం వల్ల పని చేసే వయస్సు గల జనాభా తగ్గి, వృద్ధులపై ఆధారపడటం పెరుగుతుందని ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. గణాంకాలను పరిశీలిస్తే, 2016 నుంచి 2026 వరకు రాష్ట్రంలో 60 ఏళ్లు పైబడిన వారి జనాభా 10.1 శాతం నుండి 12.5 శాతానికి పెరిగింది. ఇది 2036 నాటికి 17.1 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. సంతానోత్పత్తి రేటు తగ్గడం వల్ల భవిష్యత్తులో పని చేసే జనాభా తగ్గి, సామాజిక భద్రత, పెన్షన్లు, వైద్య ఆరోగ్య సదుపాయాల కోసం ప్రభుత్వ బడ్జెట్‌పై భారం పెరుగుతుందని ఆర్బీఐ హెచ్చరిస్తోంది. ప్రస్తుతం ప్రతి 100 మంది పనిచేసే వ్యక్తులపై ఆధారపడే వృద్ధుల సంఖ్య 16గా ఉండగా, 2036 నాటికి ఈ సంఖ్య 26కి పెరుగుతుందని అంచనా. ఈ క్రమంలో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పన, ఉత్పాదకత సంస్కరణలలో ఆలస్యం జరిగితే భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని సూచించింది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు పడిపోవడం, ఆయుర్దాయం పెరగడం వృద్ధుల జనాభా పెరుగుదలకి ప్రధాన కారణాలుగా ఆర్బీఐ పేర్కొంది. ఈ మార్పు రాష్ట్ర ఖజానాపై, ముఖ్యంగా పెన్షన్లు మరియు వైద్యారోగ్య ఖర్చులపై భారీ ప్రభావం చూపుతుంది. ఈ ముప్పును ఎదుర్కోవడానికి తెలంగాణ ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ఆర్బీఐ సూచించింది. ఇందుకోసం అందుబాటులో ఉన్న యువతకు సరైన నైపుణ్యాలు అందించి ఉత్పాదకతను పెంచడం ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని నిర్దేశించింది. ఆరోగ్య రక్షణ రంగంలో వృద్ధులకు అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు, ఆర్థిక పరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తు సవాళ్లను తట్టుకోవచ్చని స్పష్టం చేసింది.

## బినామీల పేరిట రూ. కోట్లలో ఆస్తులు..



గ్యాంగ్‌స్టర్ నయీం అక్రమాస్తుల కేసులో ఈడీ దూకుడు పెంచింది. రూ. 11.30 కోట్ల విలువైన 35 ఆస్తులు.. నయీం అక్రమంగా సంపాదించినట్లు ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ ఆస్తులను అతడి కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఇతర బినామీల పేర్లపై రిజిస్టర్ చేసినట్లు గుర్తించారు. అంతేకాకుండా నయీం అక్రమాస్తుల విషయంలో పోలీసు, రాజకీయ సంబంధాలపై కూడా ఈడీ ఆరా తీస్తోంది. 2016లో జరిగిన ఎదురుకాల్పుల్లో నయీం హతం అయిన సంగతి తెలిసిందే గ్యాంగ్‌స్టర్ నయీం 2016లో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. అతడికి సంబంధించిన అక్రమాస్తుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేగం పెంచింది. నయీంపై జరిగిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు జరిపింది. తాజాగా నాంపల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిశీలించిన కోర్టు విచారణకు అంగీకరించింది. కాగా, గ్యాంగ్‌స్టర్ నయీం.. తన గ్యాంగ్ సభ్యులతో కలిసి దాదాపు రూ. 11. 30 కోట్ల విలువైన 35 ఆస్తులను అక్రమంగా సంపాదించినట్లు ఈడీ ఛార్జిషీటులో పేర్కొంది. కాగా, నయీంకు సంబంధించిన అక్రమాస్తులపై ఈడీ 10 మందిపై అభియోగాలు మోపింది. ఛార్జిషీట్ ప్రకారం.. నయీం యాదాద్రి భువనగిరి జిల్లాలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. ఈ ఆస్తులన్నీ నయీం తన కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఇతర బినామీల పేర్లపై రిజిస్టర్ చేసినట్లుగా ఈడీ అధికారులు గుర్తించారు. కాగా, నయీం అక్రమాస్తుల కేసులో అతడి భార్య హసీనా బేగంతో పాటు పలువురు కుటుంబ సభ్యుల పేర్లను ఈడీ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. అయితే ఈడీ ఆరోపిస్తున్న అక్రమాస్తులకు సంబంధిచి కొన్నిసార్లు నోటీసులు జారీ చేసినా.. స్పందించకపోవడం, ఐటీఆర్ పత్రాలు చూపించకపోవడంతో కేంద్ర దర్యాప్తు సంస్థ చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. మరోవైపు, నయీంకు ఉన్న పోలీసులు, పొలిటికల్ సంబంధాలపై కూడా ఈడీ కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా సంపాదించిన సొమ్ము ఎక్కడికి వెళ్లింది.. ఇందులో అధికారులు, రాజకీయ నాయకుల హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో ఈడీ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ కేసులో త్వరలో నిందితులకు కోర్టు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో అండర్ వరల్డ్ డాన్‌గా పేరున్న నయీం 2016 ఆగస్టు 8న ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. భూ సెటిల్‌మెంట్లు, చేస్తూ తనకంటూ ఓ గ్యాంగ్ ను మెయింటెన్ చేస్తూ ప్రభుత్వాలను ముచ్చెమటలు పట్టించాడు. దీంతో ఇతడి అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో నందిగామ గ్రామంలోని మిలీనియం టౌన్ షిప్ లోని ఓ వ్యక్తి ఇంట్లో ఉంటూ స్థానిక భూదందాలు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అనంతరం వారున్న స్థలానికి వెళ్లగా.. పోలీసులకు నయీం అనుచరులు కాల్పులు జరిపారు. ఆ తర్వాత పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో నయీం మృతి చెందాడు. ఐపీఎస్ వ్యాస్, మావోయిస్టు సాంబశివుడి వంటి వారి హత్య కేసులో నయీం ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కాగా, నయీం మృతితో బాధితులంతా బయటకు వచ్చి ఫిర్యాదులు చేశారు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేసింది. నయీంపై దాదాపు 250 కేసులు నమోదు చేయగా మనీ లాండరింగ్ ఆరోపణలపై ఈడీ రంగంలో దిగి దర్యాప్తు చేపట్టింది.




## సంజూ శాంసన్‌కి టీమిండియా కోచ్ ఫుల్ సపోర్ట్..



టీమిండియా మేనేజ్‌మెంట్ సంజూ శాంసన్‌కు అండగా నిలిచింది. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్నా, త్వరలోనే ఫామ్ అందుకుంటాడని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ధీమా వ్యక్తం చేశాడు. నెట్స్‌లో బాగానే ఆడుతున్నాడని, ఒక్క మంచి ఇన్నింగ్స్ దూరంలోనే ఉన్నాడని, వరల్డ్‌కప్‌కు ముందు సరైన సమయంలో పీక్ ఫామ్ అందుకోవడమే లక్ష్యమని తెలిపాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి మూడు టీ20ల్లో సంజు శాంసన్ 10, 6, 0తో కేవలం 16 పరుగులే చేశాడు. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న సంజూ శాంసన్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి పెద్ద అండ దొరికింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా, సంజూ ఫామ్ త్వరలోనే తిరిగి వస్తుందని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పష్టంగా చెప్పాడు. వరల్డ్‌కప్‌కు ముందు ఇలాంటి దశలు సహజమని, సంజూ ఒక్క మంచి ఇన్నింగ్స్ దూరంలోనే ఉన్నాడని మోర్కెల్ అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో సంజూ కేవలం 16 పరుగులే చేయగలిగాడు. గువాహటి మ్యాచ్‌లో గోల్డెన్ డక్ కూడా రావడంతో విమర్శలు పెరిగాయి. అయితే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ లాంటి బ్యాటర్లు దూకుడుగా ఆడుతున్న వేళ, సంజూ మాత్రం ఆరంభంలోనే వికెట్ కోల్పోతుండటం చర్చకు దారితీసింది. నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు మాట్లాడిన మోర్నీ మోర్కెల్, “సంజూ ఫామ్ తిరిగి రావడానికి ఒక్క ఇన్నింగ్స్ సరిపోతుంది. అతను నెట్స్‌లో చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు. బంతిని క్లీన్‌గా కొడుతున్నాడు. వరల్డ్‌కప్ లక్ష్యంగా సరైన సమయంలో పీక్ ఫామ్ అందుకోవడమే మా లక్ష్యం” అని తెలిపాడు. ఆప్షనల్ నెట్స్ సెషన్ అయినప్పటికీ సంజూ దాదాపు అరగంటకుపైగా సాధన చేశాడు. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మతో పాటు సైడ్ ఆర్మ్ బౌలర్ రఘు బంతులను ఎదుర్కొన్నాడు. మొదట కొంత ఇబ్బంది పడినప్పటికీ, క్రమంగా తన సహజ ఆటకు వచ్చి స్టేడియం నలుమూలలా షాట్లు ఆడాడు. నెట్స్ అనంతరం సంజూ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్‌తో కూడా దీర్ఘంగా చర్చించాడు. ఈ సమయంలో శ్రేయస్ అయ్యర్ తన సాధన కొనసాగించాడు. సంజూ బ్యాటింగ్‌లో చేయాల్సిన మార్పులపై కోచ్‌లు ఓపికగా వివరించినట్లు సమాచారం. సంజూ ఫామ్‌పై తాను పెద్దగా ఆందోళన చెందట్లేదని మోర్కెల్ మరోసారి స్పష్టం చేశాడు. “వ్యక్తిగత ప్రదర్శనల కంటే టీమ్ గెలుపే ముఖ్యం. ప్రస్తుతం సిరీస్‌లో మేం 3-0తో ముందున్నాం. జట్టు చాలా మంచి క్రికెట్ ఆడుతోంది. వరల్డ్‌కప్‌కు ముందు ఇంకా కొన్ని మ్యాచ్‌లు ఉన్నాయి. సంజూ తన ఫామ్ తిరిగి పొందుతాడన్న నమ్మకం నాకు ఉంది” అని మోర్కెల్ చెప్పాడు. కేవలం గణాంకాలను మాత్రమే చూసి ఆటగాడి సామర్థ్యాన్ని అంచనా వేయలేమని, సంజూ శాంసన్ వంటి మ్యాచ్ విన్నర్లకు తగినన్ని అవకాశాలు ఇవ్వడం వల్ల జట్టు సమతుల్యత దెబ్బతినదని మోర్కెల్ విశ్లేషించారు. మైదానంలో పవర్ హిట్టింగ్ సామర్థ్యం ఉన్న సంజూ, ఆరంభంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమిస్తే ఆపడం ఎవరితరమూ కాదని జట్టు వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా పవర్ ప్లే ఓవర్లలో ఫీల్డింగ్ నిబంధనలను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో సంజూ దిట్ట అని, కేవలం షాట్ సెలక్షన్‌లో చిన్నపాటి పొరపాట్ల వల్లే వికెట్ సమర్పించుకుంటున్నాడని కోచ్‌లు గుర్తించారు. గంభీర్ మార్గదర్శకత్వంలో సంజూ తన ఫుట్ వర్క్ మరియు షార్ట్ పిచ్ బంతులను ఎదుర్కోవడంలో కొత్త మెళకువలు నేర్చుకుంటున్నాడు. గతంలో విదేశీ గడ్డపై ఒత్తిడిలో ఆడిన అనుభవం సంజూకు ఉండటం, రాబోయే ఐసీసీ టోర్నీలలో అది కలిసొస్తుందని మేనేజ్‌మెంట్ గట్టిగా నమ్ముతోంది. విమర్శకులు ఎన్ని మాట్లాడినా, టీమ్ కాంబినేషన్‌లో సంజూ పాత్ర కీలకమని, అతని బ్యాటింగ్ పొజిషన్ మార్చడంపై కూడా చర్చలు జరుగుతున్నాయని సమాచారం. నాలుగో టీ20లో ఒకవేళ సంజూ భారీ స్కోరు సాధిస్తే, అది కేవలం అతని కెరీర్‌కే కాకుండా భారత మిడిలార్డర్ బలానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఫీల్డింగ్‌లోనూ చురుగ్గా ఉంటూ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తున్న సంజూపై నమ్మకం ఉంచడం వల్ల భవిష్యత్తులో లాభం ఉంటుందని మోర్కెల్ పరోక్షంగా హింట్ ఇచ్చారు. ప్రాక్టీస్ సెషన్‌లో గంటల తరబడి చెమటోడ్చుతున్న తీరు చూస్తుంటే, తదుపరి మ్యాచ్‌లో సంజూ నుంచి పాత క్లాసిక్ ఇన్నింగ్స్ ఆశించవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. జట్టులో పోటీ పెరిగినప్పటికీ, సహజ సిద్ధమైన టాలెంట్‌ను ప్రోత్సహించాలనే గంభీర్ సిద్ధాంతం సంజూకు పెద్ద ఊరటనిస్తోంది. రాబోయే మ్యాచ్‌లలో సంజూ తన టెక్నిక్‌ను మెరుగుపరుచుకుని, క్రీజులో ఎక్కువ సమయం గడపడంపై దృష్టి పెడితే టీమిండియా టాప్ ఆర్డర్ మరింత పటిష్టంగా మారుతుంది.



# శివమ్ దుబే పోరాటం వృథా, వైజాగ్‌లో జీరోలైన టీమిండియా హీరోలు..





వైజాగ్ టీ20లో టీమిండియా ఓటమిపాలయింది. భారత్ - న్యూజిలాండ్ మధ్య జరిగిన నాలుగో టీ20లో టీమిండియా టాప్ ఆర్డర్ విఫలమవ్వడంతో కివీస్‌ను తొలి విజయం దక్కింది. ఇషాన్ కిషన్ జట్టులో లేని లోటు స్పష్టంగా కనిపించింది. అభిషేక్ శర్మ గోల్డెన్ డకౌట్ అవ్వడం.. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా అలా వచ్చి ఇలా వెళ్లడంతో న్యూజిలాండ్ అందించిన 216 పరుగుల లక్ష్యం ముందు చతికిలపడింది. భారత్ 165 పరుగులకు ఆలౌట్ కావడంతో కివీస్ 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ - న్యూజిలాండ్ మధ్య వైజాగ్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో టీమిండియా ఓటమిపాలయింది. మొదటి మూడు టీ20ల్లో వన్ సైడెడ్ విక్టరీ సాధించిన భారత జట్టు.. విశాఖలో చతికిలపడింది. టీమిండియాలో ఆశలు రేపిన శివమ్ దుబే దురదృష్టవశాత్తు రనౌట్ కావడంతో ఓటమి తప్పలేదు. న్యూజిలాండ్ అందించిన భారీ లక్ష్య ఛేదనలో భారత్ 165 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌లో తొలి గెలుపును అందుకుంది. విశాఖ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత బౌలర్లు తేలిపోవడంతో కివీస్ ఓపెనర్లు అదరగొట్టారు. మిడిలార్డర్ విఫలమైనా ఆఖర్లో పరుగులు రావడంతో న్యూజిలాండ్ 215/7 పరుగులు చేసింది. న్యూజిలాండ్ అందించిన 216 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. గువాహటి మ్యాచ్‌లో మొదటి బంతికే సంజూని అవుట్ చేసిన మ్యాట్ హెన్రీ ఈ మ్యాచ్‌లో అభిషేక్‌ను ఫస్ట్ బంతికే పెవిలియన్‌కు పంపాడు. ఇషాన్ కిషన్ లేకపోవడంతో ఫస్ట్ డౌన్‌లో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 8 బంతుల్లో 8 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. దాంతో భారత్ 9 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. సంజూ శాంసన్ - రింకూ సింగ్ కలిసి మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఇద్దరూ బాగా ఆడుతున్నారు అనుకున్న సమయంలో 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 24 పరుగులు చేసిన సంజూ శాంసన్‌ను మిచెల్ శాన్‌ట్నర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే హార్దిక్ పాండ్యా కూడా శాన్‌ట్నర్ బౌలింగ్‌నే వికెట్ కోల్పోయాడు. 30 బంతుల్లో 39 పరుగులు చేసిన రింకూ సింగ్ కూడా అవుటవ్వడంతో భారత్ 82 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. అదే సమయంలో క్రీజులోకి వచ్చిన శివమ్ దుబే ఒక్కసారిగా మ్యాచ్‌ని మార్చేశాడు. మిగతా బ్యాటింగ్ లైనప్ మొత్తం బౌలర్లే ఉండటంతో హిట్టింగ్ మొదలుపెట్టిన దుబే కేవలం 15 బంతుల్లోనే 2 ఫోర్లు, 6 సిక్సర్లతో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మ్యాచ్ భారత్ చేతుల్లోకి వస్తోంది అనుకున్న సమయంలో హర్షిత్ రాణా స్ట్రయిట్ షాట్ ఆడగా అది నేరుగా బౌలర్ చేతిని తగిలి నాన్‌స్ట్రయిక్ వికెట్లను తాకింది. దాంతో 23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లు బాదిన దుబే 65 పరుగుల వద్ద అవుటయ్యాడు. హర్షిత్ రాణా 13 బంతుల్లో 9 పరుగులు చేయగా, అర్ష్‌దీప్ సింగ్ డకౌట్ అయ్యాడు. బుమ్రా రెండు బంతుల్లో నాలుగు పరుగులు చేశాడు. కుల్దీప్ యాదవ్ 1 పరుగుకే అవుటవ్వడంతో భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో శాన్‌ట్నర్ 3 వికెట్లు తీసుకోగా.. ఇష్ సోఢి, జాకబ్ డఫ్ఫీ చెరో రెండు వికెట్లు దక్కించుకున్నారు. మ్యాట్ హెన్రీ, జాక్ ఫోక్స్‌కి చెరొక వికెట్లు పడ్డాయి. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ మూడు మ్యాచ్‌లు గెలవగా, న్యూజిలాండ్ ఒక విజయం సాధించింది. ఆఖరి టీ20 జనవరి 31న తిరువనంతపురం వేదికగా జరగనుంది.

# టీ20 మోజులో టెస్టు క్రికెట్ మరిచిపోయాం!



భారత టెస్ట్ క్రికెట్ పతనానికి మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ కారణాలను వివరించాడు. మూడు ఫార్మాట్‌లు ఆడే ఆటగాళ్లకు టెస్ట్ మైండ్‌సెట్‌లోకి మారడానికి తగిన సమయం దొరకడం లేదని, ఇది మిడిలార్డర్ బ్యాటింగ్‌లో లోటుకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నాడు. గతంలో నెలల తరబడి రెడ్ బాల్‌తో ప్రాక్టీస్ చేసే అవకాశం ఉండేదని, ప్రస్తుత పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయని ద్రవిడ్ తెలిపాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో ప్రాక్టీస్ కీలకమని చెప్పుకొచ్చాడు. భారత టెస్ట్ క్రికెట్ గత కొన్నేళ్లుగా డౌన్ ఫాల్ చూస్తోంది. వరుసగా రెండు హోం వైట్‌వాష్‌లు, ఆపై విదేశాల్లో ఎదురైన పరాజయాలు ఈ పతనానికి నిదర్శనంగా నిలిచాయి. మరోవైపు వన్డే, టీ20 ఫార్మాట్‌లలో మాత్రం టీమిండియా ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. ఈ స్పష్టమైన వ్యత్యాసంపై టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత న్యూజిలాండ్‌తో స్వదేశంలో ఎదురైన ఓటములు, ఆస్ట్రేలియాలో వచ్చిన ఎదురుదెబ్బలు టెస్ట్ జట్టులోని బలహీనతలను బయటపెట్టాయి. గతేడాది దక్షిణాఫ్రికాతో హోం సిరీస్‌లోనూ భారత ఓటమిపాలయింది. స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌లపై ఆడేటప్పుడు చాలామంది బ్యాటర్లు స్పష్టత లేకుండా కనిపించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ లాంటి సీనియర్ ఆటగాళ్ల రిటైర్మెంట్‌తో జట్టు మార్పు దశలోకి వెళ్లింది. ఈ సమయంలో మిడిలార్డర్ బ్యాటింగ్ ఇంకా స్థిరపడకపోవడం టీమిండియాకు పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ టెస్ట్ క్రికెట్‌లో ఆటగాళ్లు ఎదుర్కొంటున్న అసలు సమస్యను బయటపెట్టాడు. మూడు ఫార్మాట్‌లు ఆడే ఆటగాళ్లకు టెస్ట్ మైండ్‌సెట్‌లోకి వెళ్లడానికి సరైన సమయం దొరకడం లేదని ఆయన చెప్పుకొచ్చాడు. బెంగళూరులో ది రైజ్ ఆఫ్ ది హిట్‌మ్యాన్: ది రోహిత్ శర్మ స్టోరీ పుస్తకావిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ ద్రవిడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. “కొన్నిసార్లు టెస్ట్ మ్యాచ్‌కు మూడు, నాలుగు రోజుల ముందు మాత్రమే జట్టు అక్కడికి చేరుతుంది. అప్పుడు ప్రాక్టీస్ మొదలుపెట్టినప్పుడు, చివరిసారి కొంతమంది బ్యాటర్లు రెడ్ బాల్ ఆడింది నాలుగు లేదా ఐదు నెలల కిందటే అని తెలుస్తుంది” అని ద్రవిడ్ అన్నాడు. టర్నింగ్ ట్రాక్‌లు, సీమింగ్ పిచ్‌లపై గంటల కొద్దీ ఓపికతో ఆడే నైపుణ్యం టెస్ట్ క్రికెట్‌లో కీలకమని ద్రవిడ్ గుర్తు చేశాడు. “మా తరం రోజుల్లో రెండు ఫార్మాట్‌లే ఉండేవి. ఫ్రాంచైజీ క్రికెట్ కూడా లేదు. ఒక టెస్ట్ సిరీస్ కోసం నెల రోజుల పాటు రెడ్ బాల్‌తో ప్రాక్టీస్ చేసే అవకాశం ఉండేది. అదే మా బలం” అని ద్రవిడ్ వివరించాడు. ప్రస్తుతం సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ లాంటి ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చినా మిడిలార్డర్ బ్యాటింగ్ లోటును మరింత స్పష్టంగా చూపిస్తోంది. శుభ్‌మన్ గిల్ ఉదాహరణను కూడా ద్రవిడ్ ప్రస్తావించాడు. “మూడు ఫార్మాట్‌లు ఆడే ఆటగాళ్లకు రెడ్ బాల్ క్రికెట్‌పై ఫోకస్ పెట్టడానికి సమయం ఉండదు. శుభ్‌మన్ గిల్ కూడా ఇటీవలి కాలంలో మూడు ఫార్మాట్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్‌కు సిద్ధమవ్వడం ఎంత కష్టమో అతనికీ అర్థమై ఉంటుంది” అని ద్రవిడ్ అన్నాడు.

# భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ చేస్తే పాకిస్తాన్‌కు రూ. 300 కోట్ల నష్టం?




ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తే పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) భారీ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉంది. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే లేదా టోర్నీ నుంచి తప్పుకుంటే, సుమారు 38 మిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.300 కోట్లు నష్టపరిహారం కోరుతూ న్యాయచర్యలు జరిగే అవకాశం ఉంది. అయితే, పాకిస్తాన్ ఈ టోర్నీలో పాల్గొనేదీ, లేనిదీ త్వరలోనే క్లారిటీ రానుంది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలన్న చర్చలు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)ను భారీ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే లేదా టోర్నీ నుంచే తప్పుకుంటే, పాకిస్తాన్‌పై సుమారు 38 మిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.300 కోట్లు నష్టపరిహారం కోరుతూ న్యాయచర్యలు జరిగే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొనే ప్రతి దేశం మాదిరిగానే పాకిస్తాన్ కూడా ఐసీసీతో మెంబర్ పార్టిసిపేషన్ అగ్రిమెంట్‌పై సంతకం చేసింది. ఇది చట్టపరంగా బలమైన ఒప్పందం. దీనిని ఉల్లంఘిస్తే ఐసీసీ నుంచి కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తే, టోర్నీ ప్రసార హక్కులు కలిగిన బ్రాడ్‌కాస్టర్ నేరుగా పీసీబీపై కేసు వేసే అవకాశం ఎక్కువగా ఉంది. భారత్- పాకిస్తాన్ మ్యాచ్ ఒక్కదానిపైనే ప్రకటనలు, స్పాన్సర్‌షిప్‌లు, బ్రాండెడ్ కంటెంట్ రూపంలో సుమారు 38 మిలియన్ డాలర్ల ఆదాయం ఆధారపడి ఉంది. ఆ మ్యాచ్ జరగకపోతే ఆ మొత్తం నష్టాన్ని పీసీబీ నుంచే రికవర్ చేసేందుకు బ్రాడ్‌కాస్టర్ కోర్టు బాట పట్టే పరిస్థితి వస్తుంది. ఇదిలా ఉండగా.. టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొనే అంశంపై తుది నిర్ణయం తీసుకునేందుకు పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ ఇటీవల పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను కలిశారు. ఈ భేటీ తర్వాత సోషల్ మీడియా ద్వారా నక్వీ స్పందిస్తూ, ఈ అంశంపై అన్ని కోణాల్లో చర్చ జరిగిందని, తుది నిర్ణయం ఈ శుక్రవారం లేదా వచ్చే సోమవారం తీసుకుంటామని వెల్లడించారు. బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తప్పించడంపై సంఘీభావం వ్యక్తం చేయాలనే పేరుతో పాకిస్తాన్ కూడా తీవ్ర నిర్ణయం తీసుకోవచ్చన్న కథనాలు అక్కడి మీడియాలో వచ్చాయి. అయితే భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే దిశగా అడుగు వేస్తే, అది దేశ క్రికెట్ బోర్డును తీవ్రమైన ఆర్థిక నష్టంలోకి నెట్టే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి, రాజకీయ నిర్ణయాలు ఎలా ఉన్నా.. టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్ విషయంలో పాకిస్థాన్ వెనక్కి తగ్గితే, క్రికెట్ పరంగా మాత్రమే కాదు, ఆర్థికంగా కూడా భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.




# 'కింగ్ 100' లేటెస్ట్ అప్డేట్..



అక్కినేని నాగార్జున తన కెరీర్ లో మైలురాయి 100వ చిత్రంలో నటిస్తున్నారు. రా. కార్తీక్ అనే తమిళ దర్శకుడు తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాలో సీనియర్ నటి టబు కీలక పాత్రలో నటిస్తున్నారని సమాచారం. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ ఎమోషనల్ డ్రామా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కానీ చిత్ర బృందం ఎలాంటి అప్డేట్ ఇవ్వకుండా సైలెంట్ గా చిత్రీకరణ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన ఆసక్తికరమైన న్యూస్ వినిపిస్తోంది. కింగ్ అక్కినేని నాగార్జున తన కెరీర్ లో మైల్ స్టోన్ మూవీకి చేరువయ్యారు. వైవిధ్యమైన సినిమాలతో, విలక్షణమైన పాత్రలతో గత మూడున్నర దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న ఆయన.. ప్రస్తుతం తన 100వ చిత్రంలో నటిస్తున్నారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో సెట్స్ మీదకు వెళ్లిన ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అప్డేట్ కోసం అక్కినేని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. కోలీవుడ్ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వంలో 'కింగ్ 100' చిత్రం తెరకెక్కుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగార్జున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతేడాది ఎలాంటి హడావిడి లేకుండా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కానీ మేకర్స్ సైడ్ నుంచి ఇంతవరకూ ఎలాంటి అప్డేట్ లేదు. అనౌన్స్ మెంట్ లేకుండానే సైలెంట్ గా షూటింగ్ చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. నాగార్జునతో పాటు ఇతర ప్రధాన తారాగణం పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేస్తున్నట్లు సమాచారం.


జోనర్ ఏంటనేది క్లారిటీ లేదు కానీ.. యాక్షన్, ఎమోషన్స్ ప్రధానంగా సాగే కథతో 'కింగ్ 100' చిత్రం తెరకెక్కుతోందని తెలుస్తోంది. ఇప్పటివరకూ వచ్చిన సినిమాల మాదిరిగా కాకుండా, డిఫరెంట్ కాన్సెప్ట్ తో సినిమా ఉంటుందట. సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని, రియలిస్టిక్ యాక్షన్ తో రూపొందుతోందని నాగ్ ఓ ఆంగ్ల మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో కథానుగుణంగా నాగార్జున మూడు గెటప్స్ లో కనిపిస్తారని, ముగ్గురు కథానాయికలు ఉంటారని టాక్ వినిపిస్తోంది. సీనియర్ హీరోయిన్ టబుని ఒక పాత్రకి ఫిక్స్ చేశారు. టబు స్వయంగా తన వందో సినిమాలో ఉండాలని కోరుకుందని నాగ్ తెలిపారు. 'నాట్యం' ఫేమ్ సుస్మితా భట్ లను మరో హీరోయిన్ ఎంపిక చేశారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల శిర్డీ సాయిబాబాని దర్శించుకున్న నాగార్జున.. తన 100వ సినిమా ఈ ఏడాదే ఉంటుందని తెలిపారు. ఎంతో ఎగ్జైటెడ్ గా ఉన్నానని, తనకు బిగ్ మైల్ స్టోన్ మూవీ అని అన్నారు. తనను అభిమానించే వారందరికీ గుర్తుండిపోయే సినిమా అవుతుందని పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సినిమాని ఎక్కువ శాతం దసరా సీజన్ లో రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయని టాక్. 2024 సంక్రాంతికి 'నా సామిరంగా' సినిమాతో హిట్టు కొట్టిన నాగ్..



# బాహుబలి, ఆర్ఆర్ఆర్ కాదు..



దర్శకధీరుడు రాజమౌళి తీసిన అన్ని సినిమాల్లో 'ఈగ' ఇప్పటికీ బెస్ట్ మూవీ అని దర్శకుడు గుణశేఖర్ వ్యాఖ్యానించారు. తాజాగా తన చిత్రం 'యుఫోరియా' ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన, ఒక ఈగను హీరోగా పెట్టి గ్రాఫిక్స్‌తో ఎమోషన్ పండించడం రాజమౌళి క్రియేటివిటీకి నిదర్శనమని ప్రశంసించారు. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే, అద్భుతమైన మేకింగ్‌తో 'ఈగ' ఒక బెంచ్‌మార్క్‌గా నిలిచిందన్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ సోషల్ డ్రామా 'యుఫోరియా' ఫిబ్రవరి 6, 2026న విడుదల కానుంది. దర్శకధీరుడు రాజమౌళి అంటేనే ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటిన దర్శకుడిగా గుర్తుకొస్తారు. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి వెయ్యి కోట్ల సినిమాలతో ఆయన పేరు గ్లోబల్ బ్రాండ్‌గా మారింది. భారీ బడ్జెట్లు, భారీ సెట్లు, ఎపిక్ కథనాలతో రాజమౌళి అంటే గ్రాండ్ స్కేల్ అన్న ఇమేజ్ స్థిరపడిపోయింది.. కానీ అలాంటి రాజమౌళి కెరీర్‌లోని అన్ని సినిమాల్లోనూ ' ఈగ ' ఇప్పటికీ బెస్ట్ మూవీ అని టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ వ్యాఖ్యానించడం ఇప్పుడు ఆసక్తికర చర్చకు దారి తీసింది. తాజాగా తన కొత్త సినిమా ' యుఫోరియా ' ప్రమోషన్లలో పాల్గొన్న గుణశేఖర్, రాజమౌళి పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు. రాజమౌళి కెరీర్‌ను 'ఈగ' సినిమాకు ముందు, ఆ తర్వాత అని విభజించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గుణశేఖర్ మాట్లాడుతూ.. "కంటికి సరిగ్గా కనిపించని ఒక ఈగను హీరోగా పెట్టి, గ్రాఫిక్స్‌తో దాని చుట్టూ అద్భుతమైన ఎమోషన్ పండించడం చాలా కష్టమైన పని. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే, పర్ఫెక్ట్ మేకింగ్‌తో రాజమౌళి ఆ సినిమాలో మ్యాజిక్ చేశారు. ఒక టెక్నీషియన్‌గా ఆయన విజన్‌కు 'ఈగ' ఒక బెంచ్‌మార్క్" అని కొనియాడారు. బలహీనుడైన ఒక చిన్న ప్రాణి,



బలవంతుడైన మనిషిపై ప్రతీకారం తీర్చుకునే కాన్సెప్ట్‌ను ప్రేక్షకులు అంగీకరించేలా చేయడం రాజమౌళి క్రియేటివిటీకి నిదర్శనమని చెప్పారు. గ్రాఫిక్స్ పాత్రతో ఆడియన్స్‌ను ఎమోషనల్‌గా కనెక్ట్ చేయడం సాధారణ విషయం కాదని, అందుకే 'ఈగ' ఒక మాస్టర్ పీస్‌గా నిలిచిందని గుణశేఖర్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, రాజమౌళి అభిమానులు కూడా 'ఈగ'ను గర్వంగా గుర్తుచేసుకుంటున్నారు. గతంలో 'ఈగ' గురించి రాజమౌళి స్వయంగా చేసిన వ్యాఖ్యలు కూడా ఆసక్తికరమైనవే. తన తండ్రి విజయేంద్ర ప్రసాద్ దగ్గర సహాయకుడిగా పనిచేస్తున్న రోజుల్లోనే ఈగ కథ గురించి చర్చ వచ్చిందని, అప్పట్లో అది కేవలం సరదాగా చెప్పిన ఐడియానేనని ఆయన చెప్పారు. 'సింహాద్రి', 'ఛత్రపతి' లాంటి భారీ సినిమాల తర్వాత ఒక చిన్న ప్రయోగాత్మక చిత్రం చేయాలనే ఆలోచనతో 'ఈగ'ను డెవలప్ చేశామని రాజమౌళి వెల్లడించారు. మొదట ఇది చిన్న బడ్జెట్ సినిమానే అనుకున్నప్పటికీ, కథ ముందుకు సాగేకొద్దీ స్కేల్ పెరిగిందని తెలిపారు. నాని, సమంత, సుదీప్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించి, రాజమౌళిని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇక గుణశేఖర్ విషయానికి వస్తే, 'ఒక్కడు', 'రుద్రమదేవి' వంటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఆయన. ప్రస్తుతం గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'యుఫోరియా'. యూత్‌ఫుల్ సోషల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఫిబ్రవరి 6, 2026న విడుదల కానుంది. యువతపై డ్రగ్స్ ప్రభావం, ఆధునిక సమాజంలో మారుతున్న విలువలను వాస్తవిక దృక్పథంతో చూపించనున్నారు. భూమిక, సారా అర్జున్, విఘ్నేష్ గవిరెడ్డి, నాజర్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నీలిమ గుణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాతో దాదాపు 20 మంది కొత్త నటీనటులను పరిచయం చేయడం మరో ప్రత్యేకత. రాజమౌళిని 'ఈగ'తో ఆకాశానికి ఎత్తేసిన గుణశేఖర్ వ్యాఖ్యలు, 'యుఫోరియా'పై కూడా ఆసక్తిని పెంచుతున్నాయి.

# మృణాల్ ఠాకూర్ క్యాజువల్ లుక్‌లో కూడా క్యూట్‌గా కనిపించింది.

టాలీవుడ్ ప్రేక్షకులకు 'సీతారామం' చిత్రంతో సీతమ్మగా గుండెల్లో గూడు కట్టుకున్న అందాల నటి మృణాల్ ఠాకూర్, కేవలం వెండితెరపై సంప్రదాయబద్ధమైన దుస్తుల్లోనే కాకుండా, బయట సాధారణమైన క్యాజువల్ లుక్స్‌లో కూడా తనదైన ముద్ర వేస్తూ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో మెరిసే కథానాయికలు కెమెరా ముందు భారీ మేకప్ మరియు ఖరీదైన డిజైనర్ వేర్స్‌తో కనిపిస్తూ ఉంటారు, కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం తన సహజ సిద్ధమైన అందంతో, సింప్లిసిటీతో అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా సోషల్ మీడియాలో మరియు పబ్లిక్ ఈవెంట్లలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే, "అందానికి ఆభరణాలు అక్కర్లేదు" అనే సామెత మృణాల్‌కే సరిగ్గా సరిపోతుందని ఆమె అభిమానులు మురిసిపోతున్నారు. ఇటీవల ఆమె ముంబై ఎయిర్‌పోర్ట్‌లో పలకరించినా లేదా హైదరాబాద్‌లోని వీధుల్లో క్యాజువల్ టీ-షర్ట్ మరియు జీన్స్ ధరించి నడిచినా, ఆమెలోని ఆ క్యూట్‌నెస్ ఏమాత్రం తగ్గడం లేదని సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆమె ధరించే లూజ్ టీ-షర్టులు, కార్గో ప్యాంట్లు మరియు ఎటువంటి హంగులు లేని సాధారణ ఫ్రాక్స్‌లో కూడా ఆమె ఒక దేవకన్యలా కనిపిస్తుందని నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. మృణాల్ చేసే ప్రతి పోస్ట్ నిమిషాల్లోనే వైరల్ అవుతూ, ఫ్యాషన్ ప్రియులకు కొత్త గోల్స్‌ను సెట్ చేస్తోంది. లొల్లపలూజా వంటి మ్యూజిక్ ఫెస్టివల్స్ నుంచి మొదలుకొని సాధారణ సెలవుల వరకు, ఆమె ఎంచుకునే దుస్తులు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా స్టైలిష్‌గా కూడా కనిపిస్తున్నాయి. తన చిరునవ్వుతో, సహజమైన కళ్లతో మృణాల్ చూపే హావభావాలు ఆమెకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆమె టాలీవుడ్‌లో రవితేజ, రామ్ చరణ్ వంటి అగ్ర హీరోల సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఇలాంటి చిన్ని చిన్ని ఫోటోలు మరియు వీడియోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌తో ఎప్పుడూ టచ్‌లోనే ఉంటోంది. మృణాల్ ఠాకూర్ కేవలం ఒక నటిగానే కాకుండా, నేటి తరం అమ్మాయిలకు ఫ్యాషన్ ఐకాన్‌గా మారుతూ, క్యాజువల్ వేర్‌లో కూడా ఎలా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవచ్చో నిరూపిస్తోంది. ఆమె నేచురల్ గ్లో మరియు మినిమల్ మేకప్ లుక్ ఆమెను ఇతర హీరోయిన్ల కంటే భిన్నంగా చూపిస్తోంది. అందుకే మృణాల్ ఠాకూర్ ఏ డ్రెస్ వేసినా, అది నెట్టింట ఒక సెన్సేషన్ కావడమే కాకుండా, ఆమె క్యూట్‌నెస్ పట్ల అందరూ ఫిదా అయ్యేలా చేస్తోంది. ఇలాంటి సహజమైన అందం మరియు ప్రతిభ ఉన్న నటీమణులు ఇండస్ట్రీలో అరుదుగా ఉంటారని, మృణాల్ తన నటనతోనే కాకుండా తన వ్యక్తిత్వంతో కూడా అందరి హృదయాలను గెలుచుకుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com